అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర-పులివెందుల: వినాయకుని నిమజ్జనం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని కడప రోడ్డులోని హనుమాన్ నగర్‌లో నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది. లడ్డు వేలం పాటలో వళి అనే వ్యక్తి రూ.31వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం డప్పు, వాయిద్యాల మధ్య భారీ భక్త జన సమూహంతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పరిధిలోని బొగుడుపల్లి

సమీపంలో ఉన్న వంకలో నిమజ్జనం చేశారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 30 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. మాజీ కోఆప్షన్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో వైభవంగా నిర్వహించారు. హ్యాపీ బర్త్ డే రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి మేడం అనే అక్షరాలతో రూపొందించిన 75 కేజీల భారీ కేకును కట్ చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన టిడి పి శ్రేణులు, అభిమానుల సమక్షంలో వేణుగోపాల్ రెడ్డి కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు జై మాధవి రెడ్డి, జై కడప రెడ్డెమ్మ అనే నినా దాలను హెరీరెత్తించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కడప నగర అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతూ ప్రజల మన్ననలు కోరుకున్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధి, పటిష్టత కోసం ఎమ్మెల్యే వెంట నడుస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్నీ పదవులు అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి సూర్యనారా యణ రావు, టిడిపి నాయకులు అండ్లూరి బాలకృష్ణారెడ్డి, కర్నాటి అమర్నాద్ రెడ్డి, చిట్టా శివారెడ్డి, లోమడ మనోజ్ కుమార్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాల మంజూరు

- బ్యాంకర్లు చొరవ చూపండి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా ఎక్కువమంది ఆర్థిక
- స్వావలంబన సాధించే దిశగా కృషి చేయండి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: వ్యవసాయ అను బంధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరుకు బ్యాంకర్ల చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డి సి సి/డి ఎల్ ఆర్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో ఎల్‌డిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి విరివిగా రుణాలు మంజూరుకు బ్యాంకర్ల చొరవ చూపాలనన్నారు. సకాలంలో క్రాప్ లోన్ లు మంజూరు చేయాలనన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాధాన్యతా రంగానికి సంబంధించి రూ.17603.11 కోట్లు ఋణాలు మంజూరు లక్ష్యం కాగా.. 2025 జూన్ 30నాటికి రూ.5870.08కోట్లు మంజూరు చేశామన్నారు. ఇందులో క్రాప్ లోన్‌ల మంజూరు లక్ష్యం రూ12820కోట్ల గాను రూ.4526.72 కోట్లతో 35.30లో కలమన్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజ్ రుణాల లక్ష్యం రూ.1016.49 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ.424.86కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లా లో వన్ ఎస్ హెచ్ జి - వన్ ఎంటర్ప్రెనుర్‌లో భాగంగా మహిళల ఆర్థిక స్వావలంబన కు రుణాలు మంజూరుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతూ రుణాలు మంజూరు చేస్తున్నామనన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు అయిన ఉద్యాన వన,పట్టు పరిశ్రమ,పశు సంవర్ధక, సంబంధిత శాఖలు బ్యాంకర్లు తో సమన్వయం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరం నకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కల్పన కు అమలు చేస్తున్న పథకాల నిమిత్తం అందిన దరఖాస్తులను బ్యాంకర్స్ సకాలంలో పరిశీలించి అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలనన్నారు. ఈ సమావేశంలో ఎల్డీఎం జనార్ధన, డిఆర్‌డిఎ, మెప్మా పిడిలు డా.రాజ్య లక్ష్మీ,కిరణ్ కుమార్,జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్ర నాయక్, రవి చంద్ర బాబు, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ లక్ష్మీ తులసి, నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ఆర్ ఎం ఎస్ బి ఐ కృష్ణ కిషోర్, వివిధ బ్యాంకు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నాం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాజంపేట: పేదలకు సేవలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1 వ తేదీన రాజంపేట మండలం బోయనపల్లి గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శు క్రవారం కలెక్టర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, సబ్ కలెక్టర్ భావన, టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజుతో కలిసి బోయనపల్లి గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిపాడ్, ప్రజావేదిక, లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు శనివారం సాయంత్రానికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పథకం సిద్ధం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర-రాజంపేట: యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ బుక్కులను, బిల్లులు, ఫిజికల్ స్టాక్స్, డిబిటీ స్టాక్ లను, అలాగే యూరియా నిల్వలను పరిశీలించారు. ప్రతి ఒక్క డీలరు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలని మరియు రైతులకు కావలసిన ఎరువులను అమ్మేటప్పుడు ఎలాంటి ఇతర ఎరువులను కలిపి బలవంతంగా అమ్మకూడదని విజిలెన్స్ టీం వారు ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. ఎరువులు విక్రయాలు చేసిన ప్రతి ఒక్కరూ రైతులకి బిల్లులు కచ్చితంగా ఇవ్వాలన్నారు. అధికారుల నిబంధనలు వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా స్టాక్ లను వేరే స్టేట్స్ కి తరలించినచో వారి లైసెన్సులు సస్పెన్షన్, రద్దు చేస్తామన్నారు. అలాగే డిపిటి ఎరువులను గోడౌన్లలో నిల్వ చేసినప్పుడు ఖచ్చితంగా నంబర్ అనేది ప్రతి ఒక్క బస్తాపై ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీలు దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నరేంద్ర గౌడ్

విశాలాంధ్ర-వీరబల్లి: అన్నమయ్య జిల్లా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా సీనియర్ నాయకులు వీరబల్లి నరేంద్ర గౌడ్ ను నియమించారు జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ నుంచి ఉత్తర్వులు అందాయి ఈ ఎంపికకు కృషిచేసిన భాజపా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు భాజపా మండల అధ్యక్షునిగా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు ప్రస్తుతం వరించిన జిల్లా కార్యవర్గ సభ్యునిగా కూడా పార్టీ వల్ల ఉపయోగానికి తాను ఎంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా వీరపల్లి మండల వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం చేయడానికి నేను ఎంతో కృషి చేస్తానన్నారు.

రాయలసీమ కాంగ్రెస్ పార్టీ రద్దుకు చర్యలు

విశాలాంధ్ర-గాలివీడు: గత ఆరేళ్లగా రాయచోటి నియోజకవర్గ పరిధిలో చట్టసభకు ఎన్నికల్లో పోటీ చెయ్యని కారణంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితా నుంచి రాయలసీమ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేయనున్నట్లు సహాయ ఎన్నికల నమోదు అధికారి తాహసీల్దార్ భాగ్యలత ప్రకటించారు. ఆమె మాట్లాడుతూ గాలివీడు పట్టణంలో నివాసం వుంటున్న పార్టీ వ్యవస్థాపకులు కె.జలీల్ బాషాకు ఇదివరకే సమాచారం అందించామన్నారు. దీనిపై సెప్టెంబర్ 8లోపు ఆంధ్రప్రదేశ్ సచివాలయం వెలగపూడిలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్లి లిఖితపూర్వకంగా సంజాయిషీ ఇచ్చుకోవాలని సూచించారు.

తెలుగు భాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలుగు భాష చాలా గొప్పదని దాని ఉనికిని కాపాడుకునే బాధ్యత మన పైన ఉందని తెలియజేశారు అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష లోని సౌలభ్యత ఏ భాషలో రాదని అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందని దానికి పాలకులు ప్రజలందరూ నడుం బిగించాలని తెలియజేశారు అలాగే మరో ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగు భాష పట్ల బాధ్యత మెలిగి రాబోయే తరానికి తెలుగు భాష గొప్పతనాన్ని గురించి తెలియ చెయ్యాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

వినూత్న ఆలోచనలు చేసేవారే ముందుంటారు..

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమస్యకు పరిష్కారం చూపే వినూత్న ఆలోచనలు మిమ్మలను ఉన్నత స్థాయిలో నిలుపుతాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి. బ్రహ్మా రెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో "మోటివేషనల్ టాక్ ఆన్ కెరీర్ గైడెన్స్" పై అవగాహన సదస్సు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్నమాచార్య సేన హాల్లో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ వి బ్రహ్మారెడ్డి కీలక ఉపన్యాసం చేస్తూ నేటితరం యువత సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారని గుర్తుచేస్తూ కెరీర్లో సక్సెస్ కావాలంటే మాట్లాడడం నేర్చుకోవాలన్నారు మరిముఖ్యంగా పుస్తకాలు చదవడం అలవాటుగా మారితే ఒక కొత్త లోకం చూసినట్లు ఉంటుందన్నారు. మంచి సినిమాలు చూడాలని అందులోని విలువైన విషయాన్ని జీవితానికి ఉపయోగపడే వాటిని తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, ఉద్యోగాలు, ఉద్రేకాలకు దూరంగా ఉండాలన్నారు. వైవియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ నైపుణ్యాలు పొందడంలో గత కాలానికి నేటికి అనూహ్య మార్పులు వచ్చాయని గుర్తుచేస్తూ కొత్త వాటిని నేర్చుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకువచ్చేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ సమన్వయకర్త ఎన్ వెంకట్రామిరెడ్డి సభా సమన్వయం చేస్తూ విద్యార్థుల ప్రయోజనార్థం ఎన్ఎస్ఎస్ ఎన్నో కార్యక్రమాలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆచార్య ఎం.అనిత, డాక్టర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ ఎస్. రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ టి. సురేష్ బాబు, సుధీర్, డాక్టర్ మరియదాస్, మనస్విత, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన మండపాల వద్ద శుక్రవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని శ్రీరామ థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన మండపంలో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబాలకు జేసీ అండ ఉంటుంది: జేసీ నేతలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలో మైదుకూరు నియోజకవర్గం దళిత గిరిజన జేసీ ఆధ్వర్యంలో దళిత నాయకులు రాష్ట్ర హెూమం రైట్స్ జనరల్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్‌రావు మైదుకూరు నియోజకవర్గం దళిత గిరిజన అధ్యక్షులు అలివర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు దర్శి తిరుపాలయ్య నియోజకవర్గ ప్రధాన సలహాదారుడు చిన్న సలహాదారుడు వై రవికుమార్ ఎం శేఖర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య నియోజకవర్గ కోఆర్డినేటర్ యోహాను దళిత గిరిజన భీమటం మండల అధ్యక్షులు మురతోటి సుధాకర్ అధ్యక్షులు చాపాడు మండలం బండి పుల్లయ్య దళిత గిరిజన అధ్యక్షులు ఖాజీపేట మండలం అధ్యక్షులు వెంకట సుబ్బయ్య బిమఠం మండలం సీనియర్ నాయకులు చిన్నయ్య ఆంజనేయులు రమేష్ ప్రసాద్ అనేకమంది సీనియర్ నాయ కులు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పూలమాలతో ఘనంగా సత్కరించి అంబేద్కర్ గారిని స్మరించుకొని బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ అమరవీర మరణం పొందినకొడవగంటి రాజేష్ గారి కుటుంబాన్ని జయశ్రీ పెద్దలు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జెసి పెద్దలు మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాల తోడుగా నిలబడతామని కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని గవర్నమెంట్ తరపున రావలసినటువంటి ఐదు ఎకరాల భూమిని ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగాన్ని తప్పకుండా వచ్చేలాగా కృషి చేస్తామని స్థానిక సొంత మండల చెందిన ఎమ్మెల్యేతో మాట్లాడతామని అధికారుల దృష్టి కూడా తీసుకెళ్తామని కుటుంబానికి అన్యాయం జరగకుండా అన్ని విధాల కుటుంబానికి సహాయ సహకారాలు దళిత గిరిజన జేసీ అధ్యక్షులు తోడుగా కుటుంబానికి నిలబడతామని అధికారులు అందరితో తప్పకుండా మాట్లాడుతామని ప్రతి సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఈ విధంగా జెసి పెద్దలు అమరవీరుడైనటువంటి రాజేష్ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది.

సింహ వాహనంపై రంగనాథస్వామి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో శుక్రవారం శ్రీరంగనాథస్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. నూలుపూజ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీరంగనాథస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఊరేగించారు. ఈవో వెంకటరమణ, ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి,, ధర్మకర్త పొట్టిపాటి మాధవాచారి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపటారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ప్రయాణికుల ప్రాణం తీసిన సిమెంట్ ట్యాంకర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు సమీపంలో 22 జూలై 2023 న టిన్ 12 ఎద్దు 6888 నెంబరు గల సిమెంట్ ట్యాంకర్ రాజంపేట వైపు నుండి వస్తూ తమిళనాడు డ్రైవర్ మహాదేవ మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసి ఏపి 04 జడ్ 0181 నెంబర్ గల ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఆర్టీసీ బస్సుల్లోని 6 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు.మరో 29 మంది ప్రయాణికులు తీవ్ర, స్వల్పంగా గాయాలకు గురయ్యారని అప్పటి ఓబులవారిపల్లి ఎస్ఐ బి శ్రీకాంత్ రెడ్డి క్రైం నెంబర్ 166/2023 కింద ఐపిసి 337,304(ఎ),304(2) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.అప్పటి రాజంపేట డిఎస్పీ వివిఎన్ కె చైతన్య, ఇంఛార్జి సిఐ నరసింహారావు క్షేత్రస్థాయిలో 56 మందిని సాక్షులను విచారించి సమగ్ర దర్యాప్తు చేసి రాజంపేట కోర్టుకు చార్జ్ షీట్ దాఖలు చేశారు. శుక్రవారం రాజంపేట కోర్టులో వాదోపవాదాలు విన్న మూడవ అదనపు జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్ ట్యాంకర్ డ్రైవర్ ముద్దాయి మహాదేవ కు నాలుగున్నర సంవత్సరాలు జైలు శిక్ష విధించారు.కేసు వాదోపవాదాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిజాం జానీ ని,ముద్దాయి మహాదేవ ను సకాలంలో రాజంపేట కోర్టుకు హాజరు పెట్టిన రాజంపేట ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ను, కోడూరు రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లును, ఎస్ఐ పి.మహేష్ నాయుడును,కోర్టు కానిస్టేబుల్ వెంకటరమణ ను అన్నమయ్య జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు హృదయ పూర్వకంగా అభినందించారు.

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా వీరశేఖర్ ఎన్నిక

విశాలాంధ్ర-బద్వేలు: 2025 ఆగస్టు 23 నుంచి 25 వరకు ఒంగోలులో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలలో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా రాష్ట్ర కౌన్సిల్లోకి ఎన్నిక కావడం పై ప్రజాసంఘాల నాయకులు బద్వేల్ నియోజకవర్గం సిపిఐ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు దశాబ్దాల తరబడి కడప జిల్లాతో మమేకమైన బద్వేల్ ప్రాంతాన్ని రాజంపేటలో కలుపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం సరైనటువంటి చర్యకాదని కడప జిల్లాలోని బద్వేల్ ప్రాంతం ఉండాలని ప్రజా విష్యం మేరకు పాలకులు ఆలోచించాలని కోరారు.

వినాయక విగ్రహాలకు పూజ చేసిన మంత్రి కుమారుడు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో శుక్రవారం మధ్యాహ్నం పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను సందర్శించి న రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి కుమారుడు రాయచోటి టిడిపి యువ నాయకులు మండిపల్లి నాగిరెడ్డి. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిగా మండలంలోని యానాదికాలనీ పాత రామాపురం. కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్తపల్లిలో అనంతరం టిడిపి నాయకులు రేకం బ్రదర్స్ ఇచ్చిన తేనీటి విందులో పాల్గొన్నారు. అనంతరం చిట్లూరు గ్రామంలోని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి. ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాలలో ఆయనకు ఘనస్వాగతం పలికారు సాల్వలు కప్పి పూలమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రేఖ ఆంజనేయులు రాజశేఖర్ విజయ్ సాయి ప్రసాద్ లోకేష్ తిమ్మారెడ్డి శ్రవణ్ చంద్ర చంద్రశేఖర్ చంద్రమౌళి సుబ్బరాయుడు సుబ్బారెడ్డి బాలకృష్ణ రమేష్ డి కృష్ణయ్య శివశంకర్ సరస్వతి పల్లి సింగిల్ విండో అధ్యక్షుడు సురేందర్ రెడ్డి. అంజన రెడ్డిసహదేవ రెడ్డి. రామకృష్ణ గౌడ్ పట్టాభిరెడ్డి. అజం భాష శ్రీనివాసులు టిడిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలంలో పలు గణనాథుల నిమజ్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుల విగ్రహాలను వాడవాడ దలా ఊరేగిస్తూ భక్తి పాటలు భజనలతో ఉల్లాసంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో వీధులలో ఊరేగింపుగా వచ్చిన గణనాథులకు భక్తులు టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పలు వినాయక మండపాల వద్ద అన్న సం తర్పణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించా రు. నిమజ్జనం కార్యక్రమం వేములూరు సగిలేరు బ్రిడ్జి సోమశిల బ్యాక్ వాటర్ వద్ద నిమజ్జనం కార్యక్రమం ను పోలీసులు ఏర్పాటు చేశారు. బద్వేల్ రూరల్ సిఐ కృష్ణయ్య ఆదేశాల మేరకు అట్లూరు ఎస్సై రామకృష్ణ వేములూరు బ్రిడ్జి వద్ద లైటింగ్, రెస్క్యూ టీం, బోటు, స్విమర్స్ లను నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. వేములూరు బ్రిడ్జి వద్ద నిమజ్జనం కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, రైటర్ నాగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలో ఘనంగా యువనేత రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సిద్ధవటం మండలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో కేక్ కత్తిరించి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేష్ నాయుడు, నాగముని రెడ్డి, రాజశేఖర్ యాదవ్, నాగభూషణం నాయుడు, పార్వతి పురం రామకృష్ణ, మల్లు వెంకట సుబ్బారెడ్డి, వంతటిపల్లి సుబ్బారెడ్డి, సిద్ధవటం మణి, అవ్వరు రాజారామ్, వీరయ్య, శ్రీనివాసులు, శంకర్, ఉప్పర్పల్లి శివ, కమ్మపాలెం నాగభూషణం నాయుడు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-బద్వేలు: ప్రతి శుక్రవారం, జరిగే ఫ్రైడే డ్రైడే, కార్యక్రమాన్ని,బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో, టిజి పల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని, నరసింహారెడ్డి, పరిసీలించి, వైద్య సిబ్బందికి ప్రజలకు, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లార్వా ఫీవర్ సర్వే, నిర్వహించడం, తదుపరి ప్రజలకు, దోమల ద్వారా వచ్చు జ్వరాల గురించి, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న, లార్వా సర్వే ఫీవర్ సర్వేను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్స్, శ్రీరాములయ్య, జనార్ధన్, ఏఎన్ఎంలు నాగరాజామని, చైతన్య పాల్గొన్నారు.

ఉల్లాస్ ప్రోగ్రాంపై శిక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ఎం.ఎస్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం అక్షర ఆంధ్రా (ఉల్లాస్) కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. వాలంటీర్లకు, వివోఏలకు, సీసీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో వెంకటరమణయ్య, ఏపీఎం జగదీశ్వరి, సీసీలు హాజరయ్యారు.

బద్వేల్‌ను కడప జిల్లాలో కొనసాగించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: బద్వేల్‌ను కడప జిల్లాలోనే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం జరగనున్న కడప జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో బద్వేల్ నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించేందుకు తీర్మానం చేయాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం 13జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 26జిల్లాలుగా మారుస్తూ చేసిన నిర్ణయంపై వచ్చిన విజ్ఞప్తులను అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి తీర్మాణాలు చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్తు జిల్లా కార్యాలయం కాంప్లెక్స్ కేటాయింపు, నాలుగో తరగతి ఉద్యోగులకు, డ్రైవర్ల సంఘానికి కేటాయించిన రూములో అద్దెకు ఇవ్వడంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా పరిషత్తు జనరల్ బాడీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు చర్చించి పరిష్కారానికి మార్గం చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ సహాయ కార్యదర్శి జి మద్దిలేటి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-కలికిరి: వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రదేశాలను కలిగిరి సీఐ, ఏఈ, పంచాయతీ ఈవోలు పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీ లించారు. కలికిరి చెరువు, కలకడ రూట్లోని అంకాలమ్మ టెంపుల్ పక్కన గల కుంటలో పీలేరు రోడ్డులోని ప్రాజెక్టులో నిమజ్జనం ప్రదేశాలను గుర్తించారు. జెసిబితో ర్యాంపు నిర్మించి, కరెంటు సదుపాయం కల్పించారు.

ఉమ్మనకుంటలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కలికిరి: మండలంలోని బీడీ కాలనీకు చెందిన కాగితి నరేష్(40), తన ఇంటి నుంచి బహిర్భూమికి వెళ్లి కలికిరి - కలకడ రోడ్, అంకాలమ్మ గుడి వెనక నందు గల ఉమ్మనగుంటలో ప్రమాదవ శాత్తు పడి ఈత రానందువలన మునిగిపోయి చనిపోయినాడు. ఈ ప్రమాద విషయాన్నీ తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏఎస్ఐ మాబుసాహెబ్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెద్ద ఎత్తున అన్నదానం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆర్ఎస్ రోడ్డులోని ఎన్టీఆర్ నగర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ కమిటీ (టీం 90) 11వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వ వైద్యులు హీరేంద్ర సింగ్, వారి తండ్రి లోక్ మాన్ సింగ్, మహానంది గారి సంతోష్ రెడ్డి, వారి తండ్రి రాజమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మంది భక్తులకు పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ నియోజకవర్గం పీఓసీ బసివి రమేష్ తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న జనసేనఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కేంద్ర కార్యాలయం ద్వారా 2లక్షల రూ పాయలను బద్వేలు జనసేన సీనియర్ నాయకులు తుడిమెల్ల మురళి ద్వారా రమే ష్ సతీమణికి చేర్చి పార్టీ అండగా ఉంటుం దని ధైర్యంగా ఉండాలనే సందేశాన్ని పంపారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రాజంపేట కేంద్రంగా రాజంపేటను జిల్లా చేయాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకు సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు అందరూ తమ ఆమోదం తెలియజేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని పలు తీర్మానాలను ఆమోదించారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: మహిళలకు ఉచిత బస్ పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లకు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలకు ఎఫ్‌సి సేవలు మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలోనే చేయాలని, సెప్టెంబర్ 1న రాజంపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్ ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా డిమాండ్ చేశారు. శుక్రవారం బి.కొత్తకోటలో ఆటో డ్రైవర్స్‌తో ఏఐటీయూసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ బి.కొత్తకోట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఆటో డ్రైవర్లు చిన్న నరసింహులు, ఆంజనేయులు, చంద్రశేఖర్, ఆనంద్, నాగిరెడ్డి, హుస్సేన్, అరుణ్‌కుమార్, నిస్సార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దాడులతో వైసిపిని అడ్డుకోలేరు..

- మదనపల్లి వైసీపీ సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె: తరుచు దాడులతో వైసిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి ఆత్మస్థైర్యం దెబ్బ తీయాలని, వైసిపికి దూరంగా వుండాలని చేసే పన్నాగాలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు బెదరం జరగదని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె మండలం మాలేపాడు పంచాయతీ దిగువ దొనబైలులో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైసిపి నాయకులు, కార్యకర్తలను శుక్రవారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ గ్రామానికి వెళ్ళి పరామర్శించారు. కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు కన్వీనర్, కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ గణేష్, లక్ష్మీదేవి, హరి, చలపతి, చంద్ర, నాగరాజ, వెంకట్రమణ, భాస్కర, రెడ్డి, మహేశ్, యూనస్, సాదిక్, అబ్దుల్లా, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ప్లేసెమెంట్ విభాగం వారు బిటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మురళి పగడాల, సీఈవో, ప్యారిటెక్ సాఫ్ట్, అఛీవర్స్ ఐటి, బెంగళూరు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను గ్రహించి, వాటికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో "పటిమ" మాత్రమే కాకుండా "ఖచ్చితత్వం"పై కూడా దృష్టి పెట్టాలని, అందుకోసం వారు ఓర్పుతో శ్రమించాలని అన్నారు. మొదటగా వారు ఎంచుకొనే ఫీల్డ్ ఎంతో ముఖ్యమని, ఆ ఫీల్డ్‌లోనే ఉన్న ఒడుదుకులను సైతం వారు అర్థం చేసుకొనేలా ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో వారు వెళ్లే పరిశ్రమ అంచనాలను అర్థం చేసుకోవడం, సాంకేతిగా పరిజ్ఞానం ను పెంపొందిచుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఇంటర్వ్యూ సవాళ్లను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అవసరం అని, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై ఆచరణాత్మక మార్గదర్శకత్వం, రోజు, దానికి ముందు విద్యార్థులు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ సూక్ష్మ నైపుణ్యాలపై విలువైన అంతర్దృష్టులనుకనుగొనడం విజయానికి అవసరమైన కీలక నైపుణ్యాలు, వ్యూహాలనుపై విద్యార్థులకు నొక్కి చెప్పాడు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్, ప్లేసెమెంట్స్ కోఆర్డినేటర్ జయ చంద్ర పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-రాజంపేట: పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష, క్రీడా దినోత్సవం ఎడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండూరు పరిమళ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు మల్లెల హైమావతి, శ్రీనివాసులు, తోట శ్రీనాథ్ బా బు, వ్యాయామ ఉపాధ్యాయులు పెంచలమ్మ, రమేష్ బాబుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన పోటీలను నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, తెలుగు ఉపాధ్యాయిని మల్లెల హైమావతిలు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవను కొనియాడారు. మాతృభాష తెలుగు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కారంపై స్పందన కరువు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక ప్రకాష్ నగర్ ఒకటవ వార్డు పరిధిలో అపరిష్కృత సమస్యల పరిష్కారం పట్ల స్పందించే అధికారులు కరువయ్యారని వార్డు కౌన్సిలర్ తెరాస, వార్డు వైసిపి ఇన్చార్జి మోపూరి ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షాలకే ఇక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలిచి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి పలు దపాలు తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురపాలికలో చేపట్టిన అభివృద్ధి పనులలో ప్రకాష్ నగర్‌కు అవకాశం కల్పించకపోవడం దారుణమన్నారు. ఒకటవ వార్డుపై వివక్షత చూపకుండా ఇప్పటికైనా ప్రకాష్ నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

పరిహారంకై తహసిల్దార్‌కు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక పురపాలిక రెండవ వార్డు కు చెందిన మేడం మరియమ్మ మట్టి మిద్దె కూలింది. వార్డు మాజీ కౌన్సిలర్ ఉపేంద్ర శుక్రవారం మరియమ్మతో కలిసి మండల తహసిల్దార్ శోభన్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. వర్షాలకు మట్టి కూలడంతో ఇంటిలోని నిత్యవసర సరుకుల తో పాటు వస్తువులు ధ్వంసం అయ్యాయని మరియ మ్మ ఆవేదన వ్యక్తం చేసింది.

విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్ఎస్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా పార్టీ అధ్య క్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల పురపాలి కకు చెందిన ఆర్.ఎస్ షాహిద్‌ను నియమి స్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా సేవలందిం చిన ఆర్ఎస్ షాహిద్‌ను రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా నియమించడం పట్ల ఈ ప్రాంత వైసీపీలో ముఖ్యంగా 14వ కౌన్సిల్ వార్డులో హర్షం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం షాహి ద్ తల్లి జంషీద్ పురపాలిక 14వ వార్డు కౌన్సిలర్‌గా వ్యవహరిస్తున్నారు. రాజకీయ రంగంలో చురుకుగా వ్యవహరిస్తున్న షాహి ద్ స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా షాహిద్ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్య క్తం చేశారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని షాహిద్ స్పష్టం చేశారు.

విఘ్నేశ్వరుని ఉత్సవాలలో అన్నదానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం కేంద్ర పరిధిలో స్థానిక ఐదు రోడ్లు కూడలి నందు వెలసి ఉన్న వరసిద్ధ విఘ్నేశ్వరుని వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గో వింద‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, నేలటూరి సుబ్బారెడ్డి బిజి వేముల, మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు చేతుల మీదు గా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయ కులు కానాల మల్లికార్జునరెడ్డి విఘ్నేశ్వరుని దర్శించుకొని ఐదు వేల116 అందజేశారు. గొడ్ల వీడు గ్రామంలో విగ్నేశ్వరుని వెలసివు న్న విగ్నేశ్వరుని ప్రత్యేకంగా దర్శించుకున్న మాజీ సాకార వరవతి సంఘం చైర్మన్ చిలే ఒకాపల్లె నాగేశ్వర్ రెడ్డి ఆయన సతీమణి, కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కొండ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

దళితులం దైవకార్యాలు చేసుకోకూడదా..?

- అడ్డగించిన ఓ వర్గం
- గణేష్ ఊరేగింపులో ఉద్రిక్తత
- 144 సెక్షన్ అమలు
- భారీగా పోలీసుల మోహరింపు

విశాలాంధ్ర-చెన్నూరు: దళితులమంటే దైవ కార్యాలు చేసుకోకూడదా అని వారు ప్రశ్ని స్తున్నారు. లేనివారమని అందరూ మాపై చి న్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెన్నూరులోని తూర్పు హరిజన వాడలో గణేష్ ఊరేగింపు సందర్భంగా ఉ ద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వినా యక ఊరేగింపు ట్రంకురోడ్డు మీదుగా పెన్నానదిలోకి నిమజ్జనానికి వెళ్లాల్సి ఉంది. అయితే ట్రంకు రోడ్డు మీదకు ఊరేగింపు రాకముందే ఓ సామాజిక వర్గానికి చెందిన కొందరు ఊరేగింపును అడ్డుకున్నారు. దళి తులమని మాపై దాడి కూడా చేశారు అని బాధితులు చెబుతున్నారు. గత 15 సం వత్సరాల నుండి మాకు ఇదే పరిస్థితి కొనసాగుతోందని మాకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుకుంటున్నారు. మాపై దాడి చేసిన ఆ వర్గం మా ప్రాణాలు తీస్తుందేమోనని భయంతో మా మహిళలు బయటకు రాలేకపోతున్నారని మాకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటున్నా రు. పరిస్థితిని అంతా స్థానిక సీఐ కృష్ణారెడ్డి సమీక్షించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అలాగే డీఎస్పీ పరిస్థితిని సమీక్షించి పరిస్థితి చేజారకుండా పోలీసు బలగాలు మోహరిం చారు. దళితులు పండుగలు చేసుకోవాలన్నా ఊరేగింపులు నిర్వహించుకోవాలన్నా బయ టి వ్యక్తుల అనుమతి తీసుకోవాలా అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు. చెన్నూరులోని ట్రంకురోడ్డు, బస్టాండు ఏరియాలలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. భారీగా పోలీసుల మోహరింపుతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దళితులు మాత్రం శాశ్వత పరిష్కారం చూపాలని మాకు రక్షణ కల్పించాలని పోలీసులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

అన్న ప్రసాదం మహా పుణ్యకార్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వినాయక చవితి ఉత్సవాలు మూడవ రోజు కడప లో ఘనంగా జరుగుతున్నాయి. నగరంలోని నాగరాజు పేటలో వినాయకుడు విగ్రహం వద్ద వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సు ల్తాన్ బాబా ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండగ పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షఫీ, రవి, నారాయణ, హర్ష, నాని, మహేష్ స్థానిక మహిళలు తదితరులు నిర్వాహకులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక అభివృద్ధికి ప్రతిపాదనలు

- ఎమ్మెల్యే ఆది కోరిక మేరకు ఎస్ఇ క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక కడప రోడ్డులోని హిందూ స్మశాన వాటికలో అభివృ ద్ధి పనులకు సంబంధించి కొత్త ప్రతిపా దనలను పురపాలిక యంత్రాంగం ఉన్నతా ధికారులకు పంపనుంది. స్మశానంలో మృత దేహాలను దహనం చేసేందుకు విద్యుత్ యం త్రము, పర్నేష్ గది నిర్మాణానికి 2023లో రెండు దఫాలు రూ. కోటితో టెండర్లు పిలిచారు. అయితే ఈ పనులు దక్కించుకు నేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోవడ తో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా మున్సిపల్ కమిషనర్ శేషఫణి స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆది అనంతపురంలోని మున్సిపల్ ప్రజారోగ్య శాఖ ఎస్ఇతో చర్చించారు. ఆదినారాయణ రెడ్డి కోరిక మేరకు ఎస్ఇ ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. 2025 ధరలకు అనుగుణంగా ఈ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఎస్ఇ ఇక్కడి అధికారులను ఆదేశించారు. ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఎర్రగుంట్ల పురపాలక జనాభా నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో స్మశాన వాటికలో మృతదేహాల దహనానికి అవసరమైన విద్యుత్ యంత్రము, పర్నేష్ గది అవసరమని ఈ ప్రాంత వాసులు ఎమ్మెల్యే ఆదికి వినతి చేస్తున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎమ్మె ల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి జన్మదిన వేడు కలు కడప రిమ్స్ సర్వజన ప్రభుత్వ వైద్యశాల డెవలప్మెంట్ అథారిటీ మెంబర్లు సి.వి సుబ్బ య్య, దుర్గా షేక్ షావలిలా ఆధ్వర్యంలో రిమ్స్‌లో అన్నదాన కార్యక్రమం చేశారు. ముఖ్యఅతిథులుగా టిడిపి నాయకులు అం ద్దూరి రాంప్రసాద్‌రెడ్డి, కార్పొరేటర్లు సూర్యనా రాయణ, సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు అం ద్దూరి బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ కడప నగర అభివృద్ధికి అహర్ని శలు పాటు పడుతూ ప్రజల మన్ననలు కోరుకున్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధి, పటిష్టత కోసం ఎమ్మెల్యే వెంట నడుస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్నీ పదవులు అలంకరించాలన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, ఎమ్మెల్యే మాధవరెడ్డి కష్ట పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కర్నాటి అమర్నాద్ రెడ్డి, చిట్టా శివారెడ్డి, లోమడ మనోజ్ కుమార్, రెడ్డయ్య, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి చర్యలు

విశాలాంధ్ర-బద్వేలు: వినాయక చవితి సంద ర్భంగా మూడవరోజు బద్వేల్ పట్టణంలోని పలు ఏరియాలలో వినాయకుని నిమజ్జనానికి తరలించేందుకు ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా బద్వేలు నాలుగు రోడ్ల సెంటర్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. డిఎస్పి రాజేంద్రప్రసాద్, అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది ద్వారా డ్రోన్ కెమెరాలతో ఎటువంటి అవాంచ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు, ప్రశాంత వాతావరణం లో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి నిమజ్జన కార్యక్రమం జరుపుకోవాలని వారు తెలిపారు.

జిల్లా అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలి

- సిపిఐ, సీపీఎం నేతల డిమాండ్

విశాలాంధ్ర-రాజంపేట: సీఎం చంద్రబాబు అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలో ఎలాంటి అభివృద్ధి చేస్తారో స్పష్టంగా చెప్పాల్సి ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజంపేటలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా విడిపోయి మూడేళ్లైనా అన్నమయ్య జిల్లా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదన్నారు. జిల్లాలోని సాగు, తాగునీరు ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా అన్నమయ్య ప్రాజెక్టు ఇసుకాసుర్ల ధన దాహానికి కొట్టుకొని పోయి మూడు ఏళ్లు గడిచిపోయిందన్నారు. ఇంతవరకు ఆ ప్రాజెక్టు కొట్టుకపోవడానికి కారకులెవరో కనిపెట్టి వారిపై చర్యలు లేవని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పదివేల కోట్లు కేటాయింపు చెయ్యాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనలో ఈ జిల్లా అభివృద్ధి పైన ప్రకటనలు చేయాలని, తూతూ మంత్రంగా ప్రచార ఆర్భాటాల కోసం పర్యటన చేయరాదని నిక్కచ్చిగా తెలిపారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు, రమణ, రాముడు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కలతో భయం భయం

విశాలాంధ్ర-గాలివీడు: పట్టణంలో వీధి కుక్క ల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. ప్రజ లు భయంతో బహిరంగ ప్రదేశాల్లో సంచరిం చలేని పరిస్థితి ఏర్పడింది.చిన్న పిల్లలు, వృద్ధు లు, మహిళలు రహదారిపై వెళ్లడం కూడా ప్ర మాదకరంగా మారింది. ఎందుకంటే వీధి కుక్కలు ఆకస్మికంగా దాడి చేస్తుండటంతో అనే కమంది గాయపడుతున్నారు. ఇటీవలే రేబిస్ సోకిన కుక్కలు పలువురిపై దాడి చేసి, తీవ్ర గాయాలేర్పరిచాయి. ఈ కారణంగా ప్రజల్లో భయం పెరుగుతోంది. ప్రభుత్వం తక్షణమే స్ప ందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టా లని, వీధి కుక్కలను పట్టి టీకాలు వేయిం చాలని, రోగగ్రస్తమైన కుక్కల సమస్యకు శాశ్వ త పరిష్కారం కనుగొనాలని ప్రజలు అధికా రులను కోరుతున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, పరిస్థితి మరింత విషమిం చి ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారు లు ఈ విషయంలో వెంటనే స్పందించి సమర్థవంతమైన చర్యలు తీసుకో వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మా కడప శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు పాత బస్టాండ్ లోని అన్న క్యాంటీన్ వద్ద పేదలకు ఉచితం గా అల్పాహారం మధ్యాహ్నం నగరంలోని జువైనల్ హోమ్ నందు 30 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జియావుద్దీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. మా ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆయురా రోగ్యాలతో ఆనందంగా ఉండాలని భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ప్రార్థనలు చేశామని తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న వారు డివిజన్ నాయకులు చాముండేశ్వరి, వెంకటసుబ్బమ్మ, రమేష్ బాబు, బాలాజీ, ఇబ్రహీం, గోవర్ధన్, ఆరిఫ్, మాలిక్, జహీర్, 31వ డివిజన్ ఇంచార్జ్ సయ్యద్ నాయబ్, రిజ్వాన్ 29వ డివిజన్ సయ్యద్ మహమ్మద్ షా, ఇమ్రాన్, ఆరిఫ్, మాలిక్, జహీర్, డాక్టర్ సజీమ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు: ఎంపీపీ

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామ అధికారులకు సర్పంచులకు ప్రజాప్రతినిధులకు రామాపురం మండలా అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అన్నారు. మండల ప్రజా పరిషత్ సభా భవనం నందు శుక్రవారం మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగ ఉన్నచోట గ్రామస్థాయి అధికారులు సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో అంటు వ్యాధులు ప్రభులే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కాటుకు బలికాకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడలన్నారు. గ్రామాల్లో జ్వరాలు వచ్చిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించి వెంటనే వారికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తామన్నారు. దివ్యాంగులకు సంబంధించిన పింఛన్లు సదరం సర్టిఫికెట్ ప్రకారం పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల జిల్లా వైద్యాధికారుల నుంచి వచ్చిన సదరం సర్టిఫికెట్ ప్రకారంరూ 15000 ఉన్నవారికి 6000 చేయడం జరిగిందని అలాగే 6000 ఉన్నవారికి 4000 రూపాయలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో జాషువా అన్నారు. మండల వ్యాప్తంగా 4999 వివిధ రకాల పింఛన్లుకు సంబంధించి రామాపురం మండలానికి 2 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూర అయిందన్నారు.వితంతువులకు వృద్ధులకు దివాంగులకు సెప్టెంబర్ 1వ తేదీన సచివాలయ సిబ్బంది పింఛలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధిలో ఉపాధి కూలీలకు గత మూడు నెలల నుంచి కూలీ డబ్బులు రాలేదని సభ దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకువచ్చారు .ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ త్వరలో కేంద్రం నుంచి డబ్బులు మంజూరు అయినా వెంటనే కూలీల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో గతంలో మంజూరైన పక్కా గృహాలను ఇంతవరకు కొంతమంది లబ్ధిదారులు నిర్మించుకోలేదని ప్రభుత్వం స్టీల్. సిమెంటును మంజూరు చేస్తే లబ్ధిదారులు సులువుగా గృహాలను నిర్మించుకుంటారని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి ఉపాధ్యక్షులు బాబు నాగరాణి జడ్పిటిసి సభ్యుడు మాసన వెంకటరమణ. అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయి సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్ తరలించి కొరత సృష్టిస్తే కేసులు నమోదు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వ్యవసాయ రైతులు ఉపయోగించే యూరియాను బ్లాక్ మార్కెట్ తరలించి కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా షాపులను సీజ్ చేస్తామని రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అన్నమయ్య జిల్లా టీం అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ జె మురళీ కృష్ణ ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. శుక్రవారం కోడూరు టౌన్ లోని ఎరువుల దుకాణాలను, గోదాములను, హోల్ సేల్ డీలర్ల షాపుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ యూరియా, డిఎపి, కాంప్లెక్స్ పోటాష్ ఎస్ఎస్పి తదితర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెంద వద్దు వ్యవసాయానికి అవసరమైనంత యూరియా ఉందన్నారు. ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విజిలెన్స్ కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్,ఎఓ పి సందీప్, గ్రామీణ ఉద్యానశాఖ అసిస్టెంట్ సుధీర్ వర్మ తదితరులు తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధి జిల్లా కేంద్రంతోనే సాధ్యం

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట అభివృద్ధి చెందాలంటే జిల్లా కేంద్రం సాధించుకుంటేనే సాధ్యమవుతుందని రాజంపేట జిల్లా కేంద్రం సాధన కమిటీ పేర్కొంది. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సాధన కొరకు జేఏసీ ఆధ్వర్యంలో ఆర్అండ్బి అతిథి గృహం వద్ద నుంచి తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జనరల్ పోస్ట్ మాస్టర్ హబీబుల్లా, పోస్టల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణకు 4000పైచిలుకు పోస్ట్ కార్డులను అందజేసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లకు చేరవేయాలని కోరారు. జేఏసీ కన్వీనర్ తరిగోపుల లక్ష్మీనారాయణ, ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, కమిటీ నాయకులు బాశినేని వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష, కత్తి సుబ్బరాయుడు, పి.వరదయ్య, పాఠశాలల యజమానులు వెంకటేశ్వర రెడ్డి, నందకిషోర్, సుభాష్, అబ్బిగారి గోపాల్, తరిగోపుల చెంగల్ రాయుడు, ఆల్ మదర్ మసీదు, కడప సిఐ డబ్ల్యూఎస్ సొసైటీ నాయకులు అన్వర్ భాష, జావీద్, నజీర్, అన్వర్ బాష తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా శరీర పెరుగుదల బాగా ఉంటుందని మెప్మా పిడి మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ పరిధిలోని పోత్తు కూరు పల్లె అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ యాక్టివిటీస్ చేయించారు. పిల్లలకు మెనూ ప్రకారం వంట చేశారా లేదా అని పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత రెడ్డి, అరుణకుమారి. అంగన్వాడి కార్యకర్త పిల్లలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

అట్టహాసంగా గణేష్ నిమజ్జన వేడుకలు

- చిందేసిన యువతులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో గణేష్ నిమజ్జన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలల్లో వినాయక ప్రతిమలకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణా సంచా పేలుస్తూ రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఉత్సాహంగా ఉల్లాసంగా నిమజ్జన వేడకలు జరిపారు. ఈ వేడుకల్లో ముఖ్యంగా యువతులు చిందేసి ఐక్యతాభావాన్ని చాటారు. ఈ వేడుకల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వ్యవహారిక భాష ఉద్యమానికి శ్రీకారం చుట్టి సఫలీకృతుడై తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయులని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి చెప్పారు. తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ కర్త శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, మహవీర్ సర్కిల్, కడపలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు ఆయా ప్రాంతీయ భాషల్లో విద్య బోధిస్తే ప్రయోజనంగా ఉంటుందని, గ్రాంధిక భాష గ్రంథాలలో కనపడేదే కానీ వినబడేది కాదని ,సామాన్యులకు ఏ భాష ద్వారా జ్ఞానం కలుగుతుందో అదే కావాలని గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారన్నారు. తదనంతరం తెలుగు భాషా గొప్పదనాన్ని చాటి చెప్పే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, పద్యాల పఠన పోటీలు, వ్యాస రచన పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ డా.రవి శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ కె. సువర్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ డి.కశ్యప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సభా అధ్యక్షులుగా పాఠశాల తెలుగు విభాగ అధిపతి డా.సిద్దార్థ మద్దిరాల వ్యవహరించారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని ఉమ్మడి కృషితో తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

గిడుగు రామ్మూర్తి తెలుగుభాషోద్ధారకుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడు అని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం వ్యావహారిక తెలుగు భాషోద్యమ పితామహుడు స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులు 162వ జయంతిని వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు భాష విధ్వంసకులుగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. రామమూర్తి పంతులు తన జీవితమంతా తెలుగు భాష ఉద్దరణ కోసం ,ప్రత్యేకించి వ్యావహారిక తెలుగు భాష ఉద్దరణ కోసం కృషి చేశారని, అందుకే ఆయన పుట్టినరోజు అయిన ఆగస్టు 29 ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవం గా ప్రకటించింది అన్నారు. తెలుగు భాష దాదాపు 2500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష. తొలి తెలుగు శాసనం కడప జిల్లాలో ఎర్రగుంట్ల సమీపాన కలమల్ల గ్రామంలో లభించడం కడప జిల్లాకే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి ,ఉత్తన్న ,బద్రి ,వేమా రాజా పాల్గొన్నారు.

బూచుపల్లెలో ఫ్రైడే-డ్రైడే

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచుపల్లె గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమం, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైడే పాటించే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మన ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెడతాయని, దోమ గుడ్డు నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పడుతుందన్నారు. లార్వా దోమగా మారకముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టాలన్నారు. బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకోవాలని అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చు అన్నారు. ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చునని. ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదన్నారు.. ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమ తెరలు వాడాలని సిద్దయ్య తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సతీష్ కుమార్, సెహనాజ్ బేగం పాల్గొన్నారు.

పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీపై నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనాల ఖాదర్, శివ కళ్యాణ్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో రాత్రి సమయంలో వీధిదీపాలు చాలా చోట్ల వెలక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. డ్రైనేజీలపై మూతలు లేక వాహనదారులు పాదాచారులు అందులో పడుతున్నారన్నారు. మరికొన్నిచోట్ల డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పట్టణములో కొన్ని వార్డులలో మూడు రోజులకు నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయన్నారు. నీటి సమస్య కూడా తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలిగే విధంగా, డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని వారి కోరారు. ఈ సమస్యపై పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి తో కలిసి కమిషనర్ ను కలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, విక్రమ్, నాగరాజు, సందీప్, గోవర్ధన్, షరీఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బారా షహీద్ దర్గాలో ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర -పీలేరు: ఆధారాలు లేని తప్పుడు మద్యం స్కామ్ కేసులో అక్రమ అరెస్టుకు గురైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిలు మంజూరు కావాలని ఆకాంక్షిస్తూ ముస్లిం నాయకులు నెల్లూరులోని బారా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం సాయంత్రం సర్పంచ్ డాక్టర్ ఎస్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాష, నాయకులు కలకడ కరీముల్లా, ఆబిద్, కలకడ కాలేషా, జాకీర్ పాల్గొన్నారు.

బాణాసంచా పేలి నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీలో బాదాయపల్లె గ్రామానికి చెందిన పాలు కొండయ్య, జగదీష్ లోకేష్, దుక్కేప్ విగ్నేశ్వరుని వారి గ్రామం నుండి నిమజ్జనానికి తరలించడంతో భారీ ఊరేగింపుతో బాణసంచా పేలడంతో ప్రమాదవశాత్తు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తులు కమిటీ పెద్దలు తీవ్రగాయాలైన యువకులను చికిత్స మేరకు బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

రైతు మిత్ర గ్రూప్‌నకు డ్రోన్ పరికరం అందజేత

విశాలాంధ్ర - ముద్దనూరు : మండలం కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో శ్రీ రామ రైతు మిత్ర సంఘానికి డ్రోగో డ్రోన్ పరికరాన్ని గ్రూప్ సభ్యులకు అందించినట్లు ఏడీ రామ మోహన్ రెడ్డి , ఏఓ వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి ధర 9 లక్షల 80 వేల రూపాయలు అని ఇందులో రాయితీ 80 శాతం పోను, రైతు వాటా 20 శాతం చెల్లించాలి అన్నారు. డ్రోగో డ్రోన్ పరికరం పని చేసే విధానాన్ని ఉపయోగించే విధానాన్ని డెమో రూపంలో కంపెనీ ఉద్యోగి వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని నాగసాని పల్లె గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, యందు గురువారం కన్నెబో యిన ఓబన్న జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఓబులేసు, యశోద పాఠశాలలోని విద్యా ర్థులందరికీ నోట్ పుస్తకాలు, పెన్నులు, క్రీడాసామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు వీరనారాయణ, శ్రీలత, గ్రామ నాయకులు సుధాకర్, నాగరాజు, సూర్యనారాయణ, ఎన్వీయస్, ప్రసాద్, సిద్ధం సూరయ్య, గురుడు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : డప్పులు డమరుకాల చప్పుళ్ల వాయిస్తూ బాణాసంచా పేలుస్తూ వాయిద్యాల హోరు యువకులు కళాబృందాల నృత్యాల మధ్య గణేష్ నిమజ్జనం శుక్రవారం కోడూరు, వెంగమరాజుపోడు తదితర ప్రాంతాలలో అంబరాన్ని మిన్నంటింది. పిల్లలు, యువకులు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని గణపతి పప్పా మోరియా అంటూ పరస్పరం రంగులు చల్లుకుని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఏక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు,రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు, ఎస్ఐ లక్ష్మీప్రసాద్ రెడ్డి (కోడూరు), ఎస్ఐ మహేష్ నాయుడు (ఓబులవారిపల్లి) పోలీస్ సిబ్బంది అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. వినాయకనగర్ లోని వినాయక మండపం వద్ద వేసిన భజనలు పలువురిని ఆకట్టుకున్నాయి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చెరువుల వద్ద, మంగంపేట తదితర ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం చేశారు. హస్తి చంద్రశేఖర్ రాజు, ముప్పాల నరసింహరాజు, ముద్దలూరు శివశంకర్ రాజు, కళ్యాణ్, చమర్తి శ్రీధర్ రాజు, జ్యోతి, మనోజ్ కుమార్, కాలవ మణి, హరి, కిషోర్, మద్దెల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద శనివారం సందర్భంగా నేడు మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పుణ్య కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని ఆయన కోరారు.

సూపర్ సిక్స్ పథకాలు విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - పీలేరు : పీలేరు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పీలేరు మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చేర్మెన్ పురం రామమూర్తి పేర్కొన్నారు. శనివారం ఉదయం10 గంటలకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నియోజక వర్గ వ్యాప్తంగా 5000 మందితో విజయోత్సవ కార్యక్రమాన్ని జరుపనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, కూటమి శ్రేణులు ప్రజాప్రతినిధులు పీలేరు సీఐ యుగంధర్, ఎస్సై లోకేష్ పలువురు నాయకులు సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నట్లు ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 13 నెలలకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు పరిచయం చేశారని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వారన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీలేరు సీఐ యుగంధర్ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో వచ్చే బస్సులు, కార్లు, పలు రకాల వాహనాలు వేర్ హౌస్ గోడౌన్ లో పార్కింగ్ చేయాలని మార్కెట్ యార్డ్ ఆవరణలో రాకూడదని, ట్రాఫిక్ సమస్య, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మహిళలు కూటమి శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి (జయన్న), రెడ్డి శేఖర, మనోహర్, సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

కార్బోహైడ్రేట్ పాలిమర్

నానో టెక్నాలజీస్ పుస్తకం ఆవిష్కరణ

పుస్తక రచయిత ఆచార్య కృష్ణారావుకు విసి ప్రశంస

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర శాఖ ఆచార్యులు కేఎస్‌వి కృష్ణారావు రచించిన "కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీస్ ఎ డిజైన్, డెవలప్‌మెంట్, యుటిలైజేషన్ అండ్ పెర్స్పెక్టివ్స్" పుస్తకాన్ని స్ప్రింగర్ ఇంటర్నేషనల్ పబ్లిషర్స్ ప్రచురించడం ప్రశంసనీయమని వైవియు విసి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అన్నారు. కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీస్ ఎ డిజైన్, డెవలప్‌మెంట్, యుటిలైజేషన్ అండ్ పెర్స్పెక్టివ్స్" పుస్తకాన్ని విసి శ్రీనివాసరావు ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్‌తో కలసి తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో, కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీల అనువర్తనాలు రోజువారీ జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శక్తి, పర్యావరణం, ఆరోగ్యానికి సంబంధించిన పరిశ్రమలకు బహుముఖ వేదికను అందిస్తాయని తెలిపారు. ఈ పుస్తకం పారిశ్రామిక రసాయన శాస్త్రవేత్తలు, పర్యావరణ శాస్త్రవేత్తలు, ఔషధ శాస్త్రవేత్తలు, గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీల సంక్లిష్ట లక్షణాలు, కార్యాచరణలను అర్థం చేసుకోవడంలో కీలకంగా ఉపకరిస్తుందని తెలిపారు. ఈ పుస్తకం కార్బోహైడ్రేట్ పాలిమర్‌ల రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వైద్య మరియు పారిశ్రామిక ఉపయోగాల గురించి సమగ్ర సమీక్షించారు. సెన్సార్లు, డ్రగ్ డెలివరీ, నానోమెడిసిన్, బయోమెడికల్, ఫోటోకాటల్-వైసిస్, హైడ్రోజన్ నిల్వ, ఆహార ప్యాకింగ్, పర్యావరణ నివారణ, ఇంధన కణాలు మరియు బాష్పీభవనం వంటి సంభావ్య పరిశోధన రంగాలను ఇందులో ప్రస్తావించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కే ఎస్ వి కృష్ణారావును విసి అభినందించారు.

రాష్ట్ర సమితి పార్టీపై విచారణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీపై విచారణ చేపట్టినట్లు తహసీల్దార్ గంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ గతంలో వసంతపేటలోని 22/160 ఇంటిలో ఉండేదని ప్రస్తుతం రాజేశ్వరి కాలనీలోని 19/280-148-1 ఇంటిలోకి మార్చబడిందని గుర్తించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి 2009, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో నామినేషన్ వేశారని, ప్రస్తుతం క్రియాశీలకంగా ఉందని తన విచారణలో తేలిందన్నారు. పార్టీ రద్దు తాను ఎక్కడా ప్రకటించలేదని తెలిపారు. భారతీయ సధర్మ సంస్థాపన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పాతకోట వెంకటరెడ్డి మరణించినందున ఆయన కుమారుడు పాతకోట రామమోహన్ రెడ్డికి నోటీసు అందించినట్లు తెలిపారు. వీరు సెప్టెంబర్ 8వ తేదిలోపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ సర్వేలో

మూడవ స్థానంలో సీఎం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : సూపర్ సిక్స్ ..సూపర్ హిట్ కావడం వల్ల అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటికి ప్రాధాన్యత ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు గారికి మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా మద్దతు లభిస్తుందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నిర్వహించిన మూడ్ ఆఫ్ నేషన్ ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ సర్వేలో మూడవ స్థానంలో చంద్రబాబు గారు ఉండడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు ఆగస్టు 2024లో ఐదవ స్థానం నుంచి ఫిబ్రవరి 20 25 లో నాలుగవ స్థానం నుంచి తాజా సర్వేలో మూడో స్థానంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్లు.. తల్లికి వందనం అన్న క్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు అన్నదాత సుఖీభవ ప్రత్యేక డిఎస్సి నిర్వహించి 16,347 టీచరు పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం వల్ల సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి బెస్ట్ చీఫ్ మినిస్టర్ గా వెల్లడించినందుకు ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు మద్దతు పలికి ప్రజల్లో అభాసు పాలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.

రవి ప్రకాష్ కూడా కష్టపడ్డాడు.... గుర్తిస్తాం......:సిఎం

విశాలాంధ్ర- పీలేరు : టీడీపీకీ మంచి పట్టు ఉన్న నాయకులు, కార్యకర్తలకు కొండంత అండగా ఉన్న నాయకులు, టీడీపీకీ క్లిష్ట పరిస్థితిలలో స్వయంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పీలేరు నియోజకవర్గ ఇంచార్జిగా మల్లారపు రవి ప్రకాష్ నాయుడును నియమించారు. రవి ప్రకాష్ టీడీపీ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రత్యర్థులుసైతం భయపడ్డారు. టీడీపీ పార్టీనిగ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి వరకు బలోపేతం చేశారు. ఈ నేపథ్యంలో 2014 పీలేరు ఎన్నికల బహిరంగ సభలో అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతు ప్రకాష్ కూడా కష్టపడ్డాడు.. రవి ప్రకాష్‌ను కూడా గుర్తిస్తా అన్నిన మాటలు ఇప్పటికి గుర్తుకొస్తున్నాయని, ఇప్పుడు ఆ మాటలకు న్యాయం చేసే సమయం వచ్చిందని కార్యకర్తలను కంటి కీ రెప్పలా కాపాడుకుంటూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే నాయకుడు మల్లారపు రవి ప్రకాష్ కి రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని పీలేరు నియోజకవర్గం టీడీపీ ముఖ్య నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కోరుకుంటున్నారు.

మృతుడి కుటుంబానికి విశ్వనాథ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర- అట్లూరు : బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల టౌన్ మూల వీధికి చెందిన మూల బ్రహ్మానంద రెడ్డి (ఉపాధ్యాయుడు మూల రామకృష్ణారెడ్డి గారి సహోదరుడు) నిన్నటి దినమున గురువారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి శుక్రవారం మృతుడు బ్రహ్మానంద రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దు అని ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల టౌన్ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గానుగపెంటకు తెలుగు భాషా పురస్కారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాతృభాషా దినోత్సవం సంధర్భంగా భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ గానుగపెంట హనుమంతరావుకు గిడుగు రామ్మూర్తి పంతులు భాషా పురస్కారాన్ని ప్రొద్దుటూరులోని సాహిత్య కళాభారతి సంస్థ అందజేసింది. గిడుగు రామమూర్తి పంతులు జయంతి సంధర్భంగా శుక్రవారం ఉదయం మున్సిపల్ పార్కులో తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి మా తెలుగుతల్లికి మల్లెపు దండ అంటూ భాషాభిమానులు మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భాషాభిమాని ప్రముఖ పారిశ్రామిక వేత్త మెట్టుపల్లి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష ఔన్నత్యానికై ప్రతి ఒక్కరూ పాటు పడాలని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు చేసిన భాష సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంచుకొని మాతృభాషను ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ చిన్న కళావతి, డాక్టర్ సి.ఏ సాధు గోపాలకృష్ణ, ఆరవేటి రాజా, డాక్టర్ ప్రభుకుమార్, మద్దిలేటి డాక్టర్ సుబ్బరాయుడు, చంద్రశేఖర్ కాలే దేవానంద్, సహదేవుడు, చాడముని శేఖర్ రెడ్డి, మైదుకూరుకు చెందిన అధ్యాపకుడు రవికళ్యాణ్ అధిక సంఖ్యలో భాషాభిమానులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుసుకుందాం

విశాలాంధ్ర-సిద్దవటం : స్థానిక శ్రీ నలంద పాఠశాల నందు తెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్ తెలియజేశారు. సభాధ్యక్షులు కరస్పాండెంట్ బాలు వెంకటసుబ్బయ్య పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని మాధుర్యాన్ని భాషా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యాన్ని గురించి వివరించారు. తెలుగు భాష అజంత భాషగా భారతదేశంలో వెలసిందని అది ద్రావిడ భాష కుటుంబానికి చెందినదని గ్రాంధిక భాష నుండి వ్యవహారిక భాషగా గిడుగు వారు చేసిన సేవ ఎంతో గొప్పదని తెలియజేశారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కల్లూరు బాల ఎల్లారెడ్డి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవల గురించి విపులంగానూ గిడుగు వారి జీవిత చరిత్ర ను సవివరంగా తెలియజేశారు.ముఖ్య అతిథి గిడుగు వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గిడుగు వారికి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన అతికారి క్రిష్ణ

విశాలాంధ్ర-సిద్దవటం : వినాయకుని ఉత్సవాలను పురస్కరించుకొని సిద్దవటం మండలంలోని పెద్దపల్లి గ్రామస్తులు, యువత ఆహ్వానం మేరకు గురువారం రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు టపాసులు పేలుస్తూ, పూలు చల్లుతూ, డప్పు మ్రోగిస్తూ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లిలోని దిగువ, ఎగువ, కొత్త హరిజనవాడల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు అతికారి క్రిష్ణకి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామ చంద్రయ్య, కాడే చెంచయ్య నాయుడు, రామ్మోహన్ నాయుడు, శ్రీకాంత్, వినోద్, సుధీర్, నాగిపోగు రామయ్య, పుల్లయ్య, వెంకటయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కమీషనర్ గారు..

కౌన్సిల్ సమావేశాలు నిర్వహించరా..?

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడం పట్ల కమీషనర్ నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి పేర్కొన్నారు. శుక్రవారం నాడు తన ఛాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్‌చైర్మెన్లు బంగారు రెడ్డి, సీఎస్ ఖాజా, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, ముని వంశీధర్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల కమీషనర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఈ నెల 30న కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించాలని, ఈ నెల 14న చైర్మెన్ సీసీ ద్వారా కమీషనర్‌కు తెలుపగా అన్ని సెక్షన్ల అధికారులకు కమీషనర్ ఆదేశాలు జారీ చేసి, 18వ తేదీలో అంశాలను తన ఛాంబర్‌లోకి తీసుకురావాలని తెలిపారన్నారు. 28వ తేది వచ్చినా కమీషనర్ దగ్గర నుండి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలా లేదా అన్న సమాచారం తమకు తెలుపలేదన్నారు. ఫోన్ చేస్తే ఎత్తడం లేదన్నారు. మున్సిపల్ చైర్మెన్ ఫోన్ చేస్తే ఎలాంటి సమావేశంలో ఉన్న సమాధానం చెప్పాల్సిన బాధ్యత కమీషనర్‌కు ఉందన్నారు. ఈ నెల జరపాల్సిన కౌన్సిల్ సమావేశపు అజెండాలో ప్రధానంగా కూరగాయల మార్కెట్ మరియు ఎగ్జిబిషన్ వేలంపాటలో అనేక సమస్యలు పొందుపరచాలన్నారు. కమీషనర్ కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ ఎగ్జిబిషన్‌ను వేలం లేకుండా మున్సిపల్ ఆదాయానికి గండికొట్టి తెలుగుదేశం పార్టీ వారికి ఇచ్చి ప్రజల సొమ్మును దోచుకునేలా కమీషనర్ వ్యవహారం ఉందన్నారు. కనీసం అత్యవసర సమావేశం అయినా నిర్వహిద్దాం అంటే కమీషనర్ ఫోన్ ఎత్తడం లేదని కమీషనర్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు చైర్మెన్ తెలిపారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుంది

విశాలాంధ్ర - బద్వేలు : ఆంధ్రప్రదేశ్ లోని గ్రామ వార్డు సచివాలయాలలో వికలాంగుల సదరం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తయిందని శుక్రవారంనాడు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని వికలాంగుల సదరం సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని పెన్షన్ తీసుకుంటున్న అనర్హుల పెన్షన్లు తొలగించబడ్డాయన్నారు. సదరం సర్టిఫికెట్లలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పెన్షన్ అప్లై చేసుకోవాలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా కొత్త పెన్షన్ల కల్పన, పెన్షన్ల పంపిణీ అమలు చేస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుంటే వైసీపీ నాయకులు కడుపు మంటతో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

తెలుగు కనపడాలి- తెలుగు వినపడాలి

బీరం సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : తీయనైన భాష -తల్లి భాష,అమ్మలాడు భాష-కలువ రేకులాంటి భాష,అక్షరాల భాష- కమ్మనైన పద కళ గల భాష తెలుగు భాష అటువంటి కమ్మని తెలుగు భాష దినోత్సవాన్ని మరియు వ్యవహారిక భాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని మరియు భారత హాకీ ఇంద్రజాల నైపుణ్యాన్ని ప్రపంచమంతటా చాటి చెప్పి, దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బీరం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిథి అయినా బీరం విద్యాసంస్థల అధినేత మరియు కడప జిల్లా బిజెపి నాయకులు అయిన బీరం సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ నేడు జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు భాష కోసం గిడుగు రామమూర్తి పంతులుగారు చేసిన కృషిని వారు విద్యార్థులకు వివరించారు. చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతను ఇవ్వడం ఆశాజనకంగా ఉందని ఇంత మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్న ఘనత బీరం పాఠశాలదే అని, ఇన్ని సదుపాయాలున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో పిల్లల చదవడం వారి అదృష్టం అని మరియు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇచ్చి ఆటల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బీరం పాఠశాల పేరును నిలబెట్టాలని వారు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు తెలుగు ఉపాధ్యాయుల ప్రసంగాలతో సభను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం కోసం మేం సిద్దం

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఎద్దుల రెడ్డప్ప అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ రాకపోవడంతో 1వ పట్టణ పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం సాయంత్రం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృపఅగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, మైకేల్ బాబు, ప్రసన్నకుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - పీలేరు : ఘనంగా తెలుగు భాషా మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నామని ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగంపల్లి పీలేరు మండలం ప్రధానోపాధ్యాయులు గంగాధరం మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాష కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1966 నుండి ఆయన జయంతి ఆగస్టు 29వ తేదీనీ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారని , భారతదేశంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య నాలుగో స్థానంలోనూ మరియు ప్రపంచ భాషలలో 15వ స్థానంలో ఉందని , 2008వ సంవత్సరంలో తెలుగు భాషకు భారత ప్రభుత్వం ప్రాచీన భాషా హోదా ఇవ్వడం జరిగింది అని మరియు శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేశారు దేశభాషలందు తెలుగు లెస్స అని అలాగే అష్ట దిగ్గజాలు అనే కవులను పోషించి తెలుగు భాష అభివృద్ధికి గణనీయంగా కృషి చేశారని తెలియజేశారు . అలాగే తెలుగు భాష ఉపాధ్యాయులు అశోక్ కుమార్ గిడుగు వెంకట రామమూర్తి గారి సేవలను కొనియాడారు, అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్రనాథ్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని ఈయన హాకీలో దాదాపు 400 గోల్స్ చేయడమే కాకుండా ఒలంపిక్స్ లో భారతదేశానికి మూడుసార్లు స్వర్ణం సాధించడంలో విశేషమైనటువంటి కృషి చేయడం జరిగిందన్నారు.

రాయలసీమ సమస్యల సాధన కోసమే

దక్కన్ టి.వి ఛానల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తరతరాలుగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతం నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులుగా సారధ్యం వహించినా రాయలసీమ వెలుసుబాటు తనం, ఈ ప్రాంత అభివృద్ధికి ఎవరు పాటు పడలేదని రాయలసీమ బిడ్డగా ఈ ప్రాంత సమస్యల సాధన కోసమే దక్కన్ టి.వి ఛానల్‌ను ప్రారంభించడం జరిగిందని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ అన్ని రంగాలలో పురోగతి సాధించుకునే మార్గంలో ప్రత్యేక రాష్ట్రం వస్తే మరింతగా అభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మి రాష్ట్రం కోసం పోరాడుతున్నాం అన్నారు. కరువు సీమగా ఉన్న రాయలసీమ ప్రాంతం నుండి దక్కన్ ఛానల్ అనే పేరుతో రావడం ఒక చారిత్రాత్మకం అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చి పోతున్నా రాయలసీమకు జరగాల్సిన న్యాయం జరగలేదని, కనీసం ప్రజల సమస్యలను ఒక గొంతుకగా విన్పించాలన్న ఒక సరైన ప్రసార మాధ్యమం లేకపోవడం విచారకరం అన్నారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక రాష్ట్రం కోసం వారి మద్దతు కోరుతూ ముందుకు వెళ్లడమే ఈ టీవీ ఛానల్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

వ్యవహారిక తెలుగు పితామహుడు గిడుగు రామ్మూర్తి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: వ్యవహారిక తెలుగు పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ ప్రభు ప్రశంసించారు. సింహాద్రిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. భాష అనేది మన సంస్కృతి మన గౌరవం మన గుర్తింపు అన్న స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గర్వపడాలని కోరారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయురాలు భగీరథమ్మ తెలుగు భాషాభిమానం గురించి వివరించారు.

రామూర్తి పంతులు విశేష కృషి వల్లనే తెలుగు భాషలో సులభత, సహజత్వం అందరికీ అర్థమయ్యే విధానం ఏర్పడిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషను సులభంగా సొంపుగా అందరికీ అర్థమయ్యేలా వ్యవహారిక భాషలో బోధించడానికి రామ్మూర్తి కృషి చేశారని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని పాండిత్య భరితమైన గ్రాంథికం నుంచి విడదీసి సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా సులభ తెలుగులో రచనలు చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తెలుగు భాష పై అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొంతమంది విద్యార్థులు తెలుగు భాష పై వ్యాసాలు కవితలు చదివారు. కార్యక్రమం వల్ల గిడుగు రామ్మూర్తి పంతులు కృషిని గుర్తు చేయడమే కాకుండా విద్యార్థుల్లో భాషా పరిరక్షణ భావాలను పెంపొందించాయి.

గణపతి చేతిలో టిడిపి జెండా..

విశాలాంధ్ర-పులివెందుల: గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహోత్సాహాలతో జరిగే పండుగలలో ఒకటి. అయితే పులివెందుల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన నిమజ్జనంలో వినాయకుడి విగ్రహం చేతిలో తెలుగుదేశం పార్టీ జెండా దర్శనమివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. భక్తి, ఆరాధనతో పాటు రాజకీయ సందేశాలు కూడా జనానికి చేరే వేదికగా గణేష్ ఉత్సవాలు మారుతున్నాయనిపిస్తోంది. వినాయకుడి చేతిలో టిడిపి జెండా ఎగరడం కేవలం భక్తుల ఆరాధనలో భాగమా? లేక రానున్న కాలంలో టిడిపి జెండా మళ్లీ ఎగురుతుందనే సంకేతమా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. ప్రజలు భగవంతుడి ఆశీర్వాదం కోరుకుంటారు, కానీ కొన్ని సందర్భాల్లో రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి సందర్భాలను ఒక పాజిటివ్ సంకేతంగా భావిస్తాయి.ఎంతైనా

గణనాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు. ఆ విఘ్నేశ్వరుని చేతిలో టిడిపి జెండా కనబడటం, భవిష్యత్తులో ఆ పార్టీకి కొత్త శుభారంభానికి సంకేతమా అన్న ఆసక్తిని రేకెత్తిస్తోంది. "వినాయకుడి ఆశీస్సులు లభిస్తే ఏ జెండా అయినా గగనంలో ఎగరడం ఖాయం" అన్న భావన ఇప్పుడు టిడిపి అభిమానుల హృదయాల్లో ప్రతిధ్వనిస్తోంది.

వీఆర్వోలు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పలు గ్రామాలకు నూతన వీఆర్వోలుగా బాధ్యతలు చేపట్టారు. వెంకటయ్య (కొర్లకుంట), గంగాధర్ (గోపనపల్లె), సుబ్బారాయుడు (అరవీడు), హేమలత (పూలింకుంట) గ్రామాలకు బదిలీపై వచ్చారు. వారు మాట్లాడుతూ తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

వైఎస్ షర్మిలారెడ్డితో కాంగ్రెస్ నేత రామకృష్ణారెడ్డి బేటీ

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్ పార్టీ ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డితో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి శుక్రవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను షర్మిలారెడ్డికి వివరించానన్నారు. ఎరువులు సకాంలో అందేలా అలాగే ధరలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆ మేరకు రైతు సమస్యలను ప్రభుత్వ దృష్టిక తీసుకెళ్లాని కోరినట్లు తెలిపారు.

అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి: హెచ్ఐవి ఎయిడ్స్ పై సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్ఎసిఓ నేతృత్వంలో ఎనిమిది వారాల పాటు మీకు తెలుసా రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ ఈనెల 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కలెక్టర్ కార్యాలయంలో ఇతర లైన్ డిపార్ట్మెంట్లు సమక్షంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబి ఆఫీసర్ నరసింహ, డిసిహెచ్ఎస్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, దిశ రాయచోటి మండలం కాటమయకుంట గ్రామం నందు హెచ్ఐవి ఎయిడ్స్ టీవీ వ్యాధుల ప్రిన్సిపల్ రాజాకాంతం, టీచర్ రమేష్ నాయక్, సిహెచ్ఓ ఎంజి ఉష, ఎంపిహెచ్డబ్ల్యు డివి లక్ష్మమ్మ, ఏఎన్ఎం గీతాంజలి, ఎంపిహెచ్ఎ నాగరత్నమ్మ, ఆశ సరస్వతి, రాజేశ్వరి, విజయలక్ష్మి, ఎల్ డబ్ల్యూ మహబూబాషా, ఎల్ డబ్ల్యు కె.రామాంజులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సబ్‌కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రఖ్యాత హాకీ ప్లేయర్ మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ కళ్యాణి, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గౌస్‌బాషా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచి, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలి అని సూచించారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడాకారులకు మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లను అన్నమయ్య జిల్లా క్రీడాభి

వృద్ధి శాఖ తరఫున సబ్ కలెక్టర్ అందజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేజర్ ద్యాన్ చంద్ గొప్ప హాకీ క్రీడాకారుడే కాకుండా గొప్ప దేశభక్తుడు అని ఆయన నాయకత్వంలో భారత్ వరుసగా మూడు సార్లు ఒలింపిక్స్ పోటీల్లో ప్రపంచ హాకీ విజేతగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.గౌస్ బాష, ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలపై వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ఏవైనా సమస్యలను దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు.

వినాయకుడికి అవినాష్‌రెడ్డి పూజలు

పులివెందుల పట్టణంలో వినాయక చవితి

సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలను శుక్రవారం ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అవినాష్‌రెడ్డికి తీర్థప్రసాదాలను అందజేశారు.

మన సంస్కృతికి ప్రతిబింబం తెలుగు భాష

విశాలాంధ్ర-రాయచోటి: తెలుగు రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం తెలుగు భాష అని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచంలోని అత్యంత మధురమైన, శాస్త్రీయమైన భాషలలో ఒకటి. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం తెలుగు. ఈ భాషను కాపాడటం, అభివృద్ధి చేయడం ప్రతి తెలుగు వ్యక్తి కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: పులివెందుల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తొండూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో బాల్యవివాహాలపై చట్టపరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి (ఇన్‌చార్జి) భార్గవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ 21 సంవత్సరాలు నిండని మగవారు, 18 సంవత్సరాలు నిండని ఆడవారు చేసుకునే వివాహం బాల్యవివాహం అవుతుందన్నారు. బాల్యవివాహం నిర్వహించిన వారు, ప్రోత్సహించిన వారు, సాయపడిన వారందరూ చట్టపరంగా శిక్షార్హులన్నారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు నిరోధించకపోతే వారికి కూడా జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చని తెలిపారు. అలాగే ఆమె లైంగిక వేధింపుల

నిరోధక చట్టాలు, కుటుంబ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, వివాహాల తప్పనిసరి నమోదు చట్టం తదితర మహిళా సాధికారత చట్టాల గురించి విశదీకరించారు. ఉద్యోగ స్థలాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కోసం 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినిలు, పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు

- కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం

విశాలాంధ్ర-వేంపల్లి: తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలుగు భాష అభ్యుదయానికి రామ్మూర్తి చేసిన కృషి అపారమైనదన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు చేసి భాషకు నూతన ప్రసిద్ధి తీసుకువచ్చారని కొనియాడారు. తెలుగు సాహితీ ప్రస్థానంలో రామ్మూర్తి

సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రామ్మూర్తి చూపిన దారిలో భావి తరాల వారు కూడా తెలుగు బాష పరిరక్షణకు కృషి చేయాలని సింగం పిలుపునిచ్చారు.

దొంగ ఓట్లు ఎంతోకాలం కొనసాగవు: వైసిపి మహిళలు

విశాలాంధ్ర-లింగాల: ప్రజాస్వామ్యంలో దాడులు అక్రమ కేసులు, దొంగ ఓట్లు ఎంతో కాలం కొనసాగవని లింగాల మండల వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకురాలు, మాజీ ఎంపీపీ అమృత, మాజీ సర్పంచ్ నవీన, సర్పంచ్ అనురాధ, ముద్దుగారి రంగమ్మ, క్రిష్టిపాటి కళావతి, రమాదేవి, బండి మునిశ్రీ, నారాయణమ్మ, వెంగమ్మలు పేర్కొన్నారు. శుక్రవారం లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిటెక్ రవి వైసిపి వాళ్ళే షాపుపైన దాడి చేయించి, ఆ నెపం టీడీపీ వాళ్ల పైన వేస్తున్నారని మాట్లాడుతున్నాడని , ఎవరు ఎలాంటివారో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని, ఎవరు దొంగలో, మంచి నాయకులు ఎవరో తెలుసని అన్నారు. ప్రజలను భయపడిస్తూ బతుకుతున్నారని, దానికి మీరు చేసిన దాడులే ఉదాహరణ అన్నారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాపురం సురేష్, వేల్పుల రాములపై దాడులు చేయించి మరలా మా నాయకుల పైనే తప్పుడు కేసులు పెట్టించిన ఘనత బీటెక్ రవికే చెల్లిందన్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్లుగా బీటెక్ రవి

వ్యవహారం ఉందన్నారు. ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకోవాలి కానీ అప్రజాస్వామిక పద్ధతులు కొనసాగవన్నారు. అలాగే వైఎస్సార్సీపీ నుంచి పార్టీ మారిన విశ్వనాథరెడ్డి ఈనెల 2వ తేదీన పార్టీ మారడం జరిగిందని, కిందటి నెల 31వ తేదీన వైసిపి వాళ్లు ఫోన్ చేసి పార్టీ కార్యక్రమాలపై ఫోన్ చేయడం జరిగి ఉండవచ్చు అని ,దానిపై ప్రెస్ మీట్ పెట్టి బెదిరించాడని వైయస్ భాస్కర్ రెడ్డి,శంకర్ రెడ్డి,రాఘవరెడ్డి, గంగాదరెడ్డిలపై విశ్వనాథరెడ్డి తప్పుడు కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. విశ్వనాథరెడ్డి ఎవరి మెప్పు కోసమో మాట్లాడుతున్నాడని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు